క్లుప్తంగా

షెడ్డు నిర్మాణానికి భూమిపూజ



షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: గ్రామాల్లోని శ్మశానాలను పార్టీలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండల కేంద్రంలోని దళితుల శ్మశానంలో ఎమ్మెల్యే నిధులతో షెడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతోపాటు విరాళాల ద్వారా అవకాశం ఉన్నంత వరకు శ్మశానాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగి నాయుడు, స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ, అంబేడ్కర్ జయంతి కమిటీ సభ్యులు పి.గోపాల్, కె.యర్రంనాయుడు, వైకుంఠరావు, నర్సింహమూర్తి, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు



నిరసన తెలుపుతున్న గిరిజన నాయకులు

పాతపట్నం: బోయ కులస్తులను గిరిజన జాబితాల్లో చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసి తీర్మానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి అన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పాతపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న గిరిజన భవనం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి బైదలాపురం సింహాచలం, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, జి.అప్పన్న, బి.చిన్నబాబు, ఎం.శ్రీను, బి.ప్రసాద్, రామారావు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగాసనాలపై అవగాహన కల్పిస్తున్న సంతోష్‌కుమార్

మెళియాపుట్టి: యోగాతో మంచి ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సత్ప్రవర్తన కలిగి ఉంటారని సీహెచ్‌ఓ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని నేలబొంతు ప్రభుత్వ గిరిజన ఆశ్రమపాఠశాలలోని విద్యార్థులకు యోగాపై శుక్రవారం అవగాహన కల్పించారు. మానసిక ప్రశాంతత లభిస్తే చదువుల్లో రాణించివచ్చని తెలిపారు. పలు యోగాసనాలను వేసి చూపించారు. ప్రిన్సిపాల్ విజయభారతి, ఏఎన్‌ఎం నీలవేణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన

పాతపట్నం: జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందని వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ ఎనుగుతల సూర్యం, వైఎస్సార్‌సీపీ వీవర్స్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వీరు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ఇంటింటికీ వెళ్తే ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కొండాల అర్జునుడు, పార్టీ నాయకులు జి.రాము, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు జి.వెంకటరమణ, నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

సారవకోట: మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఎంపీడీఓ విశ్వేశ్వరరావు తన కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. సారవకోట పంచాయతీ క్లస్టర్ 12, లక్ష్మీపురం పంచాయతీ క్లస్టర్ 7, రామకృష్ణాపురం పంచాయతీ క్లస్టర్ 5, కిడిమి పంచాయతీ క్లస్టర్ 2, కుమ్మరిగుంట పంచాయతీ క్లస్టర్ 3, 4లకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు.

నేడు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ (పురుషులు) పోటీలు శనివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ పి.లత శుక్రవారం తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని డిగ్రీ కళాశాలల నుంచి జట్లు పాల్గొనవచ్చన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి జట్లు వస్తాయని నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. విన్నర్స్‌కు సాయంత్రం బహుమతులు పంపిణీ చేస్తామన్నారు.



మెళియాపుట్టి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు



సారవకోట: మండల పరిషత్ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు



సరుబుజ్జిలి: రొట్టవలసలో విద్యార్థులకు అంబేడ్కర్ చరిత్ర పుస్తకాలు పంపిణీ చేస్తున్న సీఐ పైడియ్య



ఆమదాలవలస రూరల్: కొత్తవలసలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మెట్ట ఆనందరావు



ఆమదాలవలస: ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ

అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నాయకులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. అంటరానితనాన్ని నిర్మూలించి, సమానత్వాన్ని చాటిచెప్పిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన అహర్నిశలు శ్రమించారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

–సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: లక్ష్మీ టాకీస్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు



బూర్జ: పెద్దపేటలోని ఆర్ట్స్ సంస్థ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ ఎస్.సన్యాసిరావు



ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలను వేస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి



జలుమూరు: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హిరమండలం: పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు



కొత్తూరు: కొత్తూరు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు



పాతపట్నం: లాబర ఆశ్రమ పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధర్మాన నారాయణరావు, ఎంపీపీ దొర సావిత్రమ్మ



ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలస సమీపంలోని సంగమేశ్వర ఆలయం వద్ద ఇసుకతో అంబేడ్కర్ చిత్రాన్ని వేసిన శిల్పి గేదెల హరికృష్ణ



పొందూరు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ, టీడీపీ, బీజేపీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు

సంక్షేమ పథకాల అమలు

జగనన్నకే సాధ్యం

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరించి, జగనన్న స్టిక్కర్‌ను ఇంటి గోడలకు అతికించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సారవకోట: చిన్నగుజ్జువాడలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: మండల కేంద్రంలోని దేశవానిపేటలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: కొత్తవలసలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: జంగాలపేటలో స్టిక్కర్లు అతికిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: రొట్టవలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జలుమూరు: అల్లాడలో స్టిక్కర్లు అతికిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎం.శ్యామలరావు



హిరమండలం: హిరమండలంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: బాంద్రుమానుగూడలో సీఎం జగనన్న స్టిక్కర్‌కు మొక్కుతున్న గిరిజన వృద్ధురాలు, పక్కన పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ



పాతపట్నం: అంతరాబలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: వెంగళరావు కాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఉత్సవ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, గ్రామస్తులు

పాతపట్నం: పాతపట్నం గ్రామ దేవత నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు మే 21 నుంచి 30 వరకు నిర్వహించనున్నామని, వాటికి సంబంధించి ఉత్సవ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. మార్కెట్ ఎదురుగా ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్‌లో అమ్మవారి ఉత్సవాలపై గ్రామ పెద్దలు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవత ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాల్లో తాగునీటికి ఏటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందించాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటు కోసం పీహెచ్‌సీ, సీహెచ్‌సీ వైద్యులను సంప్రందించి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉత్సవాల గురించి విధి విధానాలను అందరికీ తెలియజేయాలన్నారు. లింగాల మధుబాబు, తూలుగు తిరుపతిరావు, కాళ్ల రాజు, లింగాల రవికుమార్, పెద్దింటి అప్పారావు, మల్లికార్జునరావు, సవిరిగాన ప్రదీప్, జి.వేణుగోపాల్, నూలు బుజ్జి, బి.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

విద్యార్థికి నగదు ప్రోత్సాహకం అందజేత

పొందూరు: అచ్చిపోలవలస గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి పంకు ప్రవల్లిక ఇటీవల రాసిన ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ టెస్టుకు అర్హత సాధించింది. ఆ గ్రామానికి చెందిన రచయిత బొడ్డేపల్లి భూపతి రూ.వెయ్యి, జైభీమ్ యువత రూ.2 వేలును నగదు ప్రోత్సాహకాన్ని శుక్రవారం అందించారు. యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: ఆమదాలవలస రోడ్డు పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్చనున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.భయ్యన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనులు చేపడతామన్నారు. నందగిరిపేట, సనపలవానిపేట, కంచవానిపేట, లంకాం రైస్ మిల్లు, బ్రిక్ ఇండస్ట్రీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అయ్యప్ప స్వామి మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

నరసన్నపేట: స్థానిక పైడితల్లి ఆలయ కూడలిలోని అయ్యప్ప స్వామి ఆలయ 14వ వార్షికోత్సవం, అయ్యప్ప జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వాములు నాయుడు, గనగళ్ల రాంబాబు, నాగేశ్వరరావు, ఆలయ అర్చకులు వనమాళి రాంబాబు ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త తర్ర రామదాసు ప్రత్యేక పూజలు చేశారు.

మత్తుపదార్థాలతో జీవితాలు నాశనం

పాతపట్నం: నాటు సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు ఆలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని పాతపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎస్ఈబీ) సీఐ వై.లక్ష్మనాయుడు అన్నారు. మండలంలోని బైదలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్ఈబీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సారా, గంజాయి, డ్రగ్స్ వంటివి నిల్వ చేసినా, రవాణా చేసినా 14500 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఉపాధ్యాయులు, ఎస్ఈబీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

కొత్తూరు: జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు నివారించగలమని ఫైర్ ఆఫీసర్ గొర్లె రమణమూర్తి అన్నారు. కొత్తూరు అగ్నిమాపక కేంద్రం వద్ద జాతీయ అగ్నిమాపక వారోత్సావాలను శుక్రవారం వైస్ ఎంపీపీ తులసీవరప్రసాదరావుతో కలిసి ప్రారంభించారు. అమర వీరులకు నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిపించే కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యుత్, గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు ప్రశాంత్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల వెంకటకృష్ణ, వడమ శ్రీనివాసరావు, సవర రమేష్, టి.గోపాల్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలసలో..

ఆమదాలవలస: మహానుభావుల త్యాగాలు మరువలేనివని ఆమదాలవలస అగ్నిమాపక కేంద్రం అధికారి కె.అప్పారావు అన్నారు. అగ్నిమాపక దినోత్సం సందర్భంగా అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో మృతిచెందిన పలువురు త్యాగాలను గుర్తుచేసి నివాళులర్పించారు.

ప్రజలభాగస్వామ్యంతో గ్రామ స్వరాజ్యం

సరుబుజ్జిలి: పాలనలో ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రామస్వరాజ్యం సాధ్యపడుతుందని కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్ తెలిపారు. షళంత్రి పంచాయతీ గ్రామసభను బురిడవలస గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. పాలనలో నూతనపోడలు పాటించి ముందుకు సాగితే సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. స్థానిక సర్పంచ్ దంపతులు బత్తిని వరలక్ష్మి, గౌరినాయుడులను సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి కె.దివ్య పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



నరసన్నపేట: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పోలాకి: చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రమీల

నరసన్నపేట: వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రధాన రహదారుల వెంబడి ప్రతీ గ్రామం వద్ద చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. నరసన్నపేట మేజరు పంచాయతీ ఆధ్వర్యంలో కాలేజీ కూడలి వద్ద మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. నరసన్నపేట టౌన్‌లో కూడా మరిన్ని ఏర్పాటు చేయాలని సర్పంచ్ బూరల్లి శంకర్‌కు సూచించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సొసైటీ అధ్యక్షుడు ప్రభాకరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, చీపురు కృష్ణ, పాగోటి రాజారావు, వైశ్యరాజు కేశవరావు, రమణ సాహూ తదితరులు పాల్గొన్నారు.

బెలమరలో చలివేంద్రం ఏర్పాటు

పోలాకి: బెలమర జంక్షన్‌లో పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ చింతు ప్రమీల ప్రారంభించారు. వేస వికాలం మొత్తం తాగు నీటిని అందుబాటులో ఉంచుతామన్నారు. వీఆర్వో ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకుడు గేదెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నారాయణమ్మ మృతికి పలువురి సంతాపం



నారాయణమ్మ (ఫైల్)

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట గ్రామానికి చెందిన వైఎస్సార్ క్రాంతి పథం డీపీఎం (జిల్లా ప్రాజెక్టు మేనేజర్), కళింగ సంక్షేమ సేవా సంఘం జిల్లా జనరల్ కార్యదర్శి చింతాడ రామ్మోహనరావుకు మాతృ వియోగం కలిగింది. ఈయన తల్లి చింతాడ నారాయణమ్మ (92) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. స్వగ్రామం ఎల్.ఎన్.పేట మండలంలోని తురకపేటలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. నారాయణమ్మకు అయిదుగురు కుమార్తెలు, ముగ్గురు కొడుకులు ఉన్నారు. ఈమె మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సంతాపం తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో పానకం పండగ



ముర్రాటలతో తరలి వెళ్తున్న భక్తులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన ఒడియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ పాణిగ్రహి ఆధ్వర్యంలో వారి కుల సంప్రదాయం ప్రకారం పోనా (పానకం) పండగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ దేవత బంగారమ్మ తల్లి అమ్మవారికి ముర్రాటలు పోసి చల్లదనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. భక్తులకు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని శివాజీ పాణిగ్రహి తెలిపారు. లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ ఎం.కె.మిశ్రో, ఒడియా బ్రాహ్మణ సంఘం నాయకులు రమేష్ సాహు, గుప్తా మహంతి, జితేంద్ర పాణిగ్రహి, ఆశోక్ పాణిగ్రహి, బ్రజో పాణిగ్రహి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షుల నియామకం



దాలినాయుడు

నరసన్నపేట: నరసన్నపేట ప్రాథమిక సహకార సంస్థ అధ్యక్షుడిగా పొన్నాన దాలినాయుడును ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు అధ్యక్షుడిగా కంబకాయకు చెందిన పాగోటి ప్రభాకరరావు వ్యవహరిస్తున్నారు. ఈయన స్థానంలో దాలినాయుడును నియమించారు. త్రిమన్ కమిటీ సభ్యులుగా అంపోలు సుధాకర్, వాకముళ్ల చక్రధరరావు(పాత వారినే)ను కొనసాగించారు.



శ్యామలరావు

జలుమూరు: అల్లాడ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఎం.శ్యామలరావును నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్యామలరావు స్వగ్రామం అల్లాడ. గతంలో సర్పంచ్, వైస్‌ఎంపీపీగా పదవులు నిర్వహించారు. నరస్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ కృష్ణచైతన్యకు కృజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.